జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం - ప్రజల కోసం

గత 16 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న ప్రజాజ్యోతి జాతీయ దినపత్రికకు నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

సంప్రదించవలసిన నెంబర్లు

9493175691, 9908327950

7989694528, 9440231967


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నిజామాబాద్

సోమవారం, 1, జులై 2024 | 3 పేజీలు



## ధర్మపురి శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి



**నిజామాబాద్ ప్రతినిధి, ప్రజా జ్యోతి జూన్ 30 :** మాజీ మంత్రి, ఉమ్మడి మాజీ పిసిసి అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ పార్థీవ దేహానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. ఆదివారం నిజామాబాదులోని డిఎస్ నివాసంలో ఆయన పార్టీవ దేహానికి పుష్పగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు. డిఎస్ భార్య, కుమారులు సంజయ్, అరవింద్ ను పరామర్శించారు. గతంలో కాంగ్రెస్ సీనియర్లతో పాటు సోనియా గాంధీతో డిఎస్ కు మంచి అనుబంధం ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి డిఎస్ ఎనలేని సేవలు చేశారని, ఆయన భౌతికకాయంపై పార్టీ జెండా ఉండాలని కోరికని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో సోనియా గాంధీతో మాట్లాడి రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన ఘనత డి శ్రీనివాస్ దేని అన్నారు. కార్యక్రమాలు ముగిసిన తర్వాత డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడి డీఎస్ కు తగిన గౌరవం తగ్గకుండా వారిని గుర్తు పట్టుకునే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని సీఎం అన్నారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ నాయకులు షబ్బీర్ అలీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మధు యాష్కి గౌడ్, మండల వెంకటేశ్వరరావు, తాహెర్బీన్, నాగేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.




## జిల్లా, మండల పరిషత్‌లో ఇక ప్రత్యేక పాలన..?

### నాలుగు నుంచి పదవి కాలం ముగింపు

### కులగల చేసిన తర్వాతే ఎన్నికలు

**నిజామాబాద్ ప్రతినిధి, (రెంజల్) ప్రజా జ్యోతి జూన్ 30 :** జిల్లా పరిషత్ తో పాటు, మండల పరిషత్ కార్యాలయంలో అధికారుల "ప్రత్యేక" పాలన కొనసాగనున్నది. ఈనెల 4వ తేదీ నుండి జడ్పీ టీసీల మరియు ఎంపీపీల పాలన ముగుస్తుంది. జిల్లాలోని 27 మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీల పదవీకాలం ముగియనుంది.

# మహానంది జాతీయ పురస్కారం అందుకున్న కుర్రోళ్ళ లక్ష్మి



**బోధన్,జూన్ 30(ప్రజా జ్యోతి) :**
తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీ భారత ప్రధాని భారతరత్న పివి నరసింహారావు జయంతి ఉత్సవాల 2024ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన మహానంది జాతీయ పురస్కారాలు నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామానికి చెందిన కుర్రోళ్ళ లక్ష్మి జానపదకళా రంగంలో చేస్తున్న విశిష్టమైన సేవలకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం అందుకున్నారని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.జానపద కళారంగంలో పాటలు పాడుతూ తెలుగు వెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతున్న సందర్భంగా లక్ష్మి అవార్డు అందుకున్నారని వారు తెలిపారు.ఈనెల 30వ తేదీ తెలంగాణలోని కరీంనగర్ లో జరిగినకార్యక్రమంలో హాస్య కిరిటి సినీ నటులు ఆర్.యస్.నందా చేతుల మీదుగా లక్ష్మి గారికి పురస్కారం ప్రదానం చేసినట్లువారు తెలిపారు.ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు.బంధు మిత్రులు లక్ష్మీకి అభినందనలు తెలిపారు.

# రైతుబంధు పథకంపై సహకార సంఘంలో మహాజనసభ

**సిరికొండ జూన్ 30 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు పథకం అమలు పైన రైతుల యొక్క సలహాలు సూచనలు పరిగణనలోనికి తీసుకోవాలని సదుద్దేశంతో ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు అధ్యక్షులు చెల్లం గంగాధర్ ఆధ్వర్యంలో మహాజనసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరికొండ సహకార సంఘ పరిధిలోని గ్రామాలలోని రైతులు పాల్గొన్నారు. అనంతరం రైతులు కనీసం ప్రతి రైతుకి 10 ఎకరాల లోపు రైతు బంధు తప్పనిసరిగా అందించాలని ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. దీనితో సహకార సంఘం కార్యదర్శి 10 ఎకరాలలోపు రైతులకు రైతుబంధు అందించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ పోశన్న, కార్యదర్శి మహమ్మద్ అలీ, వైస్ చైర్మన్ సాయిరి నర్సయ్య, అల్లిపురం లింగం, గురిజల రమేష్, నాయిడు చిన్నారెడ్డి, మైలారం గంగారెడ్డి, ఏఈఓ శ్రీకాంత్, కృష్ణారెడ్డి, 60 మంది రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా, మండల పరిషత్ లో ఇక" ప్రత్యేక " పాలన

మొదటి పేజీ తరువాయి

జెడ్పి కార్యాలయంతో పాటు మండలంలోని పరిషత్ కార్యాలయంలో కూడా రోజువారి కార్యకలాపాల కొనసాగాలంటే ప్రత్యేక అధికారులను ఏర్పాటు కావాల్సిందే. పదవి కాలం పూర్తి కావడంతో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ల నియామకం కోసం సన్నాహాలను సిద్ధం చేస్తున్నారు. విద్యా, వైద్యం, రెవెన్యూ, మున్సిపల్ శాఖల నుండి ప్రత్యేక అధికారులను "ప్రత్యేక పాలన" కొరకు నియమకం చేపట్టడం జరుగుతుంది. జనవరిలో సర్పంచ్ల పదవీకాలం ముగియడంతో వారి స్థానాల్లో ప్రత్యేక అధికారుల పాలనను ఏర్పాటు చేసి కార్యకలాపాలను కొనసాగించడం జరుగుతుంది.

**4 నుంచి పదవి కాలం ముగింపు :** జూలై 4వ తేదీ నుండి గ్రామస్థాయిలోని ఎంపీటీసీల పదవీకాలం తోపాటు, మండల పరిషత్ అధ్యక్షుని పదవి కాలంతోపాటు, జడ్పిటిసి పదవీకాలం కూడా ముగుస్తుంది. గ్రామ పంచాయతిలోని ప్రత్యేక అధికారుల పాలనాలతో గ్రామాలలో పాలన కొనసాగుతుంది. మండల పరిషత్ కార్యక్రమాలనుకు జిల్లాస్థాయి అధికారులతో పాలన కొనసాగించనున్నారు.

**కుల గణన చేసిన తర్వాతే ఎన్నికలు :** జిల్లాలో గత ఎన్నికల సమయంలో ఉన్న రిజర్వేషన్లను రద్దు చేయడానికి నూతన కుల గణన చేపట్టిన తర్వాతనే ఎన్నికలను నిర్వహించడం జరగనున్నట్లు అధికారులు తెలుపుతున్నారు.



**జడ్పీ సీఈవో ఉష :** పదవి కాలం ముగియడంతో జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. కుల గణన మరియు ప్రత్యేక అధికారుల నియామకం ఏర్పాటుకు ఉన్నతాధికారుల ఆదేశాలకు మేరకు చేపట్టడం జరుగుతుందన్నారు.

# టి 20 వరల్డ్ కప్ విజేత "భారత్" కు దక్కినందుకు అభినందనలు



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**
నరాలు తేగే విధంగా శనివారం జరిగిన టి20 వరల్డ్ కప్ ఫైనల్ చాలా ఉత్కంఠగా కొనసాగిందని, చివరికి టీం ఇండియా చారిత్రాత్మక విజయం సాధించడం దేశానికే గర్వకారణమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో టీం ఇండియా చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల ఏర్పాటుచేసినటువంటి విజయోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్కంఠభరితంగా కొనసాగిన మ్యాచ్ లో ప్రతి బాల్కి మ్యాచ్ మలుపు తిరిగిందని, భారత్ బౌలర్లు బుమ్రా, హార్దిక్ పాండ్య, అకర్ కీలక సమయంలో వివిధ రకాలుగా బౌలింగ్ చేసి వికెట్లు తీసి భారత్ కు చారిత్రాత్మక విజయం అందించారని చెప్పారు. ఈ విజయం భారతదేశానికి అంకితం చేయడం చాలా ఆదర్శనీయమైని చెప్పారు. యావత్ భారతదేశం చాలా ఉద్వేగంగా, ఉత్సహంగా మ్యాచ్ు తిలకించి భారత క్రికెటర్లలో నూతనోత్సహం నింపారని చెప్పారు. రోహిత్ శర్మ చాలా చక్కటి ప్రణాళికలతో జట్టు సభ్యులను సమన్వయపరుస్తూ ప్రత్యర్ధి జట్టు మీద పై చేయి సాధించడమే కాకుండా నియంత్రించడం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. ఏది ఏమైనప్పటికి జట్టు 17 సం.ల తరువాత కప్ గెలవడం భారతదేశ చరిత్రలో నూతనోధ్యాయమని తెలిపారు. అదే విధంగా టి20 ఫార్మాట్లో రెండు సార్లు వరల్డ్ కప్ గెలవడం, 50 ఓవర్ల ఫార్మాట్లో రెండు సార్లు జగ్గజేతగా నిలవడం యువతలో స్ఫూర్తినింపినట్లయినదని హర్షం వ్యక్తం చేశారు. దిగ్గజాల నుండి ఓనమాలు నేర్చుకొని విశ్వవిజేగా నిలవడం సువర్ణాధ్యామని హర్షం వ్యక్తం చేశారు. ఆనోందోత్సాహన్ని విద్యార్థులు కేక్ కట్ చేసుకొని రెట్టింపు చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ క్యాంపస్ల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. మ్యాచ్ అనంతరం విద్యార్థులు జయహో భారత్, జయహో భారత్ నినాదాలు చేసి వారి అభినందనలు తెలియచేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అందని న్యూట్రిషన్ కిట్లు

**– ఇబ్బందులు ఎదుర్కొంటున్న గర్భిణీ స్త్రీలు**

**రుద్రూర్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :**
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గర్భిణీ స్త్రీల కోరకు న్యూట్రిషన్ కిట్లు ప్రవేశపెట్టారు. రుద్రూర్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఇంకా ఎప్పటి వరకు న్యూట్రిషన్ కిట్లు అందలేవని, న్యూట్రిషన్ కిట్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గర్భిణీ స్త్రీలు వాపోతున్నారు. ఈ న్యూట్రిషన్ కిట్లలో గర్భిణీ స్త్రీలకు కావాల్సిన పోషక పదార్థాలు ఉంటాయి. గర్భిణీ స్త్రీలు పోషక పదార్థాలు తీసుకోవడం వలన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. న్యూట్రిషన్ కిట్లు ఇంకా ఎప్పటికి వరకు అందకపోవడం వలన గర్భిణీ స్త్రీలకు పోషక పదార్థాలు ఎలా అందుతాయని గర్భిణీ స్త్రీలు ప్రశ్నించుకుంటున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు అందేలా చూడాలని గర్భిణీ స్త్రీలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు 24 గంటల సేవలు అందించాలి

**రుద్రూర్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :**



రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ సదుపాయం లేకపోవడం వలన పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ ప్రభుత్వ ఆసుపత్రి కేవలం నాలుగు గంటల వరకే తెరిచి ఉండడం వలన రాత్రి సమయంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రుద్రూర్ మండల కేంద్రం పక్కనే గల వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటలు తెరిచి ఉంటుంది. మరి అదేవిధంగా అక్కడ డెలివరీ సదుపాయం కూడా ఉంది. రుద్రూర్ మండల కేంద్రంలో కూడా డీలవరి సదుపాయాలు కల్పించాలని టీఎంహెచ్ పీఎస్ స్పాకె పర్సన్ ఇర్ఫాన్ మీడియా ద్వారా తెలియజేశారు. రాత్రి సమయంలో అకస్మాత్తుగా ఎవరైనా అనారోగ్యానికి పాలైన, విష పురుగులు కరిచిన బోధన్ వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. బోధన్ వెళ్లడానికి రాత్రి సమయంలో ఆటో కిరాయి 400 నుండి 500 రూపాయలు తీసుకుంటున్నారని సమయానికి ఆటోలు కూడా ఉండడం లేదని రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి 24 గంటలు తెరిచి ఉంటే ఎటువంటి ఇబ్బందులు ఉన్న చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలో వెళ్లే సదుపాయాలను పేద ప్రజలు కల్పించాలని ఇర్ఫాన్ కోరారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ కర పత్రాల ఆవిష్కరణ

**బోధన్,జూన్ 30(ప్రజా జ్యోతి) :**
ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో జూలై 7 న హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడానికి బోధన్ డివిజన్ లోని సాలుర మండలంలో ఆదివారం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎం.విద్యాసాగర్ కరపత్రాలు ఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమానికి పలు మండలాల నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,సాలుర మండల సలహాదారులు లింబార్ లక్ష్మణ్, నాగురావు,సుభాష్, చందు,సాయికుమార్, హరిదాస్ తదితరులు పాల్గొన్నారు.



# జన హృదయ నేతకు అశ్రు నివాళి





**మోర్తాడ్ నిజామాబాద్, జూన్ 30 ప్రజా జ్యోతి ప్రతినిధి**

జనసంద్రంగా మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ అంతిమయాత్ర నివాళు లర్పించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పర్యవేక్షించిన కలెక్టర్, డీ.ఐ.జీ, సీ.పీ. శ్రద్ధాంజలి ఘటించిన మంత్రులు, ప్రజాప్రతినిధులు తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంతో జన హృదయ నేతగా పేరొందిన మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ కు అశ్రునయనాలతో అంతిమ వీడ్కోలు పలికారు.



నిజామాబాద్ నగరంలోని బైపాస్ రోడ్డులో డీ.శ్రీనివాస్ కుటుంబీకులకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతినగర్ లోని డీ.శ్రీనివాస్ నివాస గృహం నుండి బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వరకు అశేష జనవాహిని అంతిమ యాత్రలో పాల్గొని డీఎస్ కు అశ్రు నివాళులర్పించారు. హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ నుండి కాన్వాయ్ లో రోడ్డు మార్గం గుండా ప్రగతినగర్ లోని డీ.శ్రీనివాస్ నివాసానికి చేరుకుని పార్థీవ దేహానికి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, భూపతి రెడ్డి, రాకేష్ రెడ్డి, ధన్ పాల్ సూర్యనారాయణ, శాసన మండలి సభ్యులు జీవన్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, నగర మేయర్ నీతూ కిరణ్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు డీ.శ్రీనివాస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఐజీ సుధీర్ బాబు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఇతర ఉన్నతాధికారులు అంత్యక్రియల్లో పాల్గొని డీఎస్ పార్థీవదేహం పై పుష్పగుచ్చాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. డీఎస్ కుటుంబ సభ్యులైన నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, మాజీ మేయర్ డీ.సంజయ్ తదితరులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు పరామర్శించి సంతాపం తెలియజేశారు. కాగా, డీ.శ్రీనివాస్ అంతిమ యాత్రలో వేలాది మంది అభిమానులు పాల్గొనడంతో రహదారి జనసంద్రంగా మారింది. డీ.శ్రీనివాస్ అమర్ హై...శీనన్న అమర్ హై నినాదాలు హోరెత్తాయి. వేలాదిమంది అంతిమ యాత్రలో పాల్గొని జన హృదయ నేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. బైపాస్ రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం వద్ద డీ.శ్రీనివాస్ మృతదేహానికి అధికార లాంఛనాలతో నివాళులర్పించారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల్లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేల సంఖ్యలో అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. డీఎస్ మరణం తీరని లోటు :సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి డీ.శ్రీనివాస్ మరణం తీరని లోటు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. డీఎస్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన డీ.శ్రీనివాస్ ఉమ్మడి రాష్ట్రంలో కీలక నేతగా కొనసాగారని గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన వ్యక్తి డీఎస్ అని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటులోనూ డీ.శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారని, ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వపరంగా అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు. డీఎస్ గౌరవం ఇనుమడించేలా, ఆయనను ప్రజలు, అభిమానులు ఎల్లవేళలా గుర్తుంచుకునేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డీ.శ్రీనివాస్ కుటుంబ సభ్యులను సచివాలయానికి పిలిపించుకుని, వారితో చర్చించిన మీదట డీఎస్ జ్ఞాపకార్థం ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. డీఎస్ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటామని అన్నారు.

# విద్యను వ్యాపారం చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్

**జగిత్యాల ప్రతినిధి : జూన్ 30 ( ప్రజాజ్యోతి ) :**

శ్రీ చైతన్య పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ఎలాంటి అనుమతులు లేకుండా ఉన్నప్పటికీ స్పందించని విద్యాధికారులు ఫుడ్ పాయిజాన్ జరుగుతున్న అధికారులు స్పందించటం లేదని ఏబీవీపీ సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ అన్నారు. ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడుతూ జగిత్యాల మండలం జాబితాపూర్ లో ఉన్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తూ పాఠశాలలోనే పుస్తకాలు అమ్ముతూ పాఠశాల విద్యను పూర్తిగా వ్యాపారంగా మరుస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా పాఠ్య పుస్తకాలు సకాలంలో అందని కారణంగా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్యకు దూరంగా కావాల్సిన పరిస్థితి ఏర్పాడిందని అలాంటిది %ణజూ% ప్రైవేట్ పాఠశాలలకు అమ్ముడుపోయి ప్రైవేట్ యాజమాన్యం ఇస్తున్నటువంటి సొమ్ముకు పుస్తకాలను అమ్ముకుంటున్నారని జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే జిల్లా విద్యాధికారి (%ణజూ%) ని విధుల నుంచి తొలగించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని అలాగే శ్రీ చైతన్య పాఠశాలలకు గుర్తింపును రద్దుచేసి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిన్న శ్రీచైతన్య పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అవకాశం ఉండే విధంగా ఉన్న (పప్పు దినుసులు ఆహారం మెు) విద్యార్థులకు పెడుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని దీని మీద ఇప్పటివరకు అధికారులు స్పందించకపోవడానికి కారణాలు చెప్పాలని డిమాండ్ చేశారు.






# ఏక్ పెడ్– మా కా నామ్ – అమ్మ పేరిట మొక్కలు నాటే కార్యక్రమం



**రుద్రూర్, జూన్ 30 (ప్రజా జ్యోతి) :**

భారతీయ జన్ సంగ్ వేవస్థాపనకులు బిజెపి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాల సందర్భంగా రుద్రూర్ మండల బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం ఏక్ పెడ్– మా కా నామ్ –అమ్మ పేరిట ఒక మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ఇంటి ఆవరణలో మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ వాళ్ళ అమ్మ లక్ష్మి, హరికృష్ణ, చిన్నారులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ మన్ కి,బాత్ తిలకించిన కేంద్రమంత్రి బండి

**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి)**

ప్రధాని మోది మన్ కి బాత్ 111వ ఎడిషన్ ప్రోగ్రాంను తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో బిజెపి నాయకులతో కలిసి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం తిలకించారు. కేంద్ర సహాయ మంత్రి హెూదాలో మొదటి సారి తిమ్మాపూర్ మండలం కు విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు మండల అధ్యక్షుడు జగదీషా చారి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి

## బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మె రెడ్డి

**శంకరపట్నం, జూన్ 30 (ప్రజా జ్యోతి)**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం,శంకరపట్నం మండలంలోని గద్దపాక గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగినది ప్రతి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది శామ ప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ కోసం తన ప్రాణాలనే అర్పించిన మహా నాయకుడు అలాంటి నాయకుని జయంతి ఉత్సవాలలో మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకోవాలని జిల్లా అధికార ప్రతినిధి బిజెపి అలివేలు ,సమ్మిరెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగా జైపాల్ బూత్ అధ్యక్షులు జంగా సతీష్ ఫుల్ కోట అనిల్ సీనియర్ నాయకులు రెడ్డి శ్రీనివాస్ రాచర్ల సుమన్ గౌతం వీరయ్య బూత్ కమిటీ సభ్యులు సూత్రాల సంపత్ పలివేన అంజి తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగిత్యాలకు కెటీఆర్ రాక

**అధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొనాలి**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు**

జగిత్యాల ప్రతినిధి : జూన్ 30 ( ప్రజాజ్యోతి ) : జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యాసాగర్ రావు మాట్లాడుతూ రేపు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( %ఖు=%) జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపానికి విచ్చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు రేపు ఉదయం 10.30 ని.ల వరకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ ఎల్ రమణ , జెడ్పీ చైర్మన్ దావ వసంత, బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.